
# నవభూమి

జిల్లా అనుబంధం

08 జులై,2025 మంగళవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in

# భవిష్యత్తు కోసం మొక్కలు నాటండి

❑ మంత్రి తుమ్మల





**కొత్తగూడెం జులై 7 నవభూమి ప్రతినిధి:** సమాజ భవిష్యత్తు కోసం, రానున్న తరం కోసం అందరూ మొక్కలు నాటాలని, అందుకోసం గత రెండేళ్లుగా రోజుకో మొక్క నాటుతున్న బాలుడు విశ్వామిత్రను ఆదర్శంగా తీసుకోవాలని, ఉన్న మొక్కలను కాపాడుకుంటూ కొత్తవాటిని నాటాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎక్కడికి అక్కడ వీలైన చోట మొక్కలు నాటాలన్నారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ పోడు రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వాళ్ళు లాభ పడటం కోసం మునగ తదితర చెట్లను నాటిస్తున్నారని చెప్పారు.

అటవీ అధికారులు రోడ్డు పక్కన వేసే మొక్కలు పనికొచ్చే,జంతువులకు ఉపయోగపడే మొక్కలు వేయాలన్నారు. అడవుల్లో కోతులకు ఉపయోగపడే ఆహారంగా, పళ్ళనిచ్చే మొక్కలు లేకపోవడంతో అడవులు నాశనం కావడంతో కోతులు ఊర్ల మీద పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయల పంటలు వేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రకృతిని మనం అనుసరించకపోతే ప్రకృతి మనల్ని నాశనం చేస్తుందని మంత్రి హెచ్చరించారు. కొత్తగూడెం జిల్లా అంటేనే అడవుల జిల్లా అని వనమహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. దేవుడు తనకి ఎప్పుడు అవకాశం ఇచ్చిన జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. మనం కోల్పోయిన అటువంటి అటవీ సంపదను తిరిగి పునరుద్ధరించేందుకు అవకాశం దక్కిందన్నారు. వాతావరణ మార్పులకు అడవులు లేకపోవడమే కారణమన్నారు. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలు కూడా అడవుల్ని నాశనం చేసుకొని ప్రకృతి ప్రకోపానికి విలవిల్లాడుతున్నాయన్నారు. అమెరికాలో టెక్సాస్ విలయానికి ప్రకృతి నాశనమే కారణమన్నారు. అడవులు లేకపోవడం లేకపోవడం వల్ల పర్యావరణం దెబ్బతిని క్లౌడ్ బరస్ట్ అవుతుందని ఏడాదిలో కురిసే వర్షం ఒక్కరోజులోనే కురిసి వినాశనానికి దారితీస్తుంది అన్నారు. కొత్తగూడెం ఇల్లందు రోడ్డు కూడా నేషనల్ హైవే అవుతుందన్నారు. గోదావరి నది తీరం వెంట మరో నేషనల్ హైవే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివారావు, కలెక్టర్ జితష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు, డి ఎఫ్ ఓ కిష్టా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వాసికి దక్కిన ఆరుదైన గౌరవం

❑ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం







**భద్రాచలం జులై 7 నవభూమి ప్రతినిధి:** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణానికి చెందిన మహిళకి అరుదైన గౌరవం దక్కింది. టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ సతీమణి బుడగం మంజులా దేవికి ఇటీవల సాహిత అకాడమీ అవార్డు విన్నింగ్ నోవెల్స్ ఎతిమెటిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇంగ్లీష్ నొవెల్స్ అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తిచేసి పరిశోధన థీసిస్ సమర్పించిన ఆంగ్ల విభాగ పరిశోధకురాలుగా గుర్తింపు పొందినందుకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి డాక్టరేట్ ప్రధానం చేసిన విషయం విధితమే. ఐతే సోమవారం వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23వ స్నాతకోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా శ్రీమతి బుడగం మంజులకి డాక్టరేట్ పిహెచ్‌డి ని అందజేశారు. పురస్కార గ్రహీత బుడగం మంజుల దేవి ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడగం శ్రీనివాస్ సతీమణిగా అందరికి సుపరిచితురాలు



# అశ్వారావుపేటలో భారీ వన మహోత్సవ ర్యాలీ

❑ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటడం లక్ష్యం

❑ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**కొత్తగూడెం / అశ్వారావుపేట జులై 7 నవభూమి ప్రతినిధి:** భవిష్యత్తు తరాలు ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి రావద్దని, రానున్న తరాలకు ప్రాణ వాయువు అందించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు. సోమవారం వన మహోత్సవం సందర్భంగా పాల్వంచ ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డి తో కలిసి అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులతో కలిసి రింగ్ రోడ్డు సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. హైస్కూల్లో మొక్కలు నాటారు. నియోజకవర్గంలో లక్ష మొక్కలను నాటటం లక్ష్యమన్నారు. ఒక్కో విద్యార్థి పది మొక్కలను నాటి, సంరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. మరో పదిమందితో మొక్కలు నాటించాలన్నారు. చెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. త్వరలోనే ఎకో పార్కు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట పట్టణాన్ని సింగపూర్ లాగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రతి వార్డులలో మొక్కలను పెంచుతూ పచ్చటి పట్టణంగా రూపుదిద్దుతామన్నారు. పాఠశాలల్లో నేను సైతం చేయూత అనే కార్యక్రమాన్ని చేపట్టామని, పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలన్నారు. రూ. 72 లక్షల రూపాయలను సమకూర్చినట్లుగా ఆయన స్పష్టం చేశారు. గతేడాది వార్షిక బడ్జెట్లో పాఠశాలల అభివృద్ధి కోసం 13 కోట్ల రూపాయలను కేటాయించామని ఈ ఏడాది ఐదు కోట్లు ఈ వార్షిక బడ్జెట్లో కేటాయిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. కేరళ ప్రాంతంలో ఉన్నటువంటి అంగన్వాడి స్కూల్స్ ను అనుగుణంగా నియోజకవర్గంలో 174 అంగన్వాడి స్కూల్ లకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, అశ్వారావుపేట, దమ్మపేట రేంజ్ అధికారులు మురళి శ్రీనివాసరావు, జూపల్లి ప్రమోద్ పాల్గొన్నారు

# టెంపుల్ సిటీగా భద్రాచలం

2

# దివ్యాంగుల బ్రెష్ స్కూల్ ప్రారంభించాలి

### ఎంఈఓకి వినతి పత్రం అందజేత



**భద్రాచలం జూలై 7 నవభూమి ప్రతినిధి:** భద్రాచలంలోని బ్రష్ దివ్యాంగుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది దివ్యాంగుల డ్రెస్ స్కూల్ తెరిపించాలని ఎంఈఓ కి వినతిపత్రం అందించారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమై విద్యాసంస్థలు విజయవంతంగా నడుస్తున్నందున కూడా ఈ విద్యా సంవత్సరంకుగాను బ్రష్ దివ్యాంగుల పాఠశాల ఇప్పటివరకు పున ప్రారంభించలేదు. కావున దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉన్నదని కావున వారి విద్యాభివృద్ధికి దోహదపడుతూ, బ్రష్ యాజమాన్యంతో సంప్రదించి చర్చించి, పాఠశాలను పున ప్రారంభించాలని కోరుతూ ఉన్నత పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు అధ్యాపకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# ఆర్టీసీ కండక్టర్లకు దివ్యాంగుల అంటే చిన్నచూపు: శ్యామల కొండారెడ్డి



**బూర్గంపాడు జులై 7 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో మొరంపల్లి గ్రామానికి చెందిన శ్యామల కొండారెడ్డి ఆర్టీసీ కండక్టర్ లపై మండిపడ్డారు. ఆర్టీసీ బస్సులో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో సాధారణ వ్యక్తులు కూర్చున్నప్పుడు దివ్యాంగులు వచ్చి ఆ సీటు తమకోసం కేటాయించారని వారిని అడిగినప్పుడు దివ్యాంగులపై గొడవకు దిగుతున్నప్పుడు సాధారణ వ్యక్తులకు ఆర్టీసీ కండక్టర్లు వారికి సహకరిస్తూ వారి వైపున మాట్లాడుతూ ముందు వారు వచ్చారు, కావున వారే కూర్చోవాలని కొందరు కండక్టర్లు వారికి సహకరిస్తున్నారు. మరికొందరు కండక్టర్లు మాకేం పట్టిందిలే అని నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుని మౌనంగా ఉంటున్నారు. మరికొందరు మీరు మీరు చూసుకోండి మాకేం సంబంధం లేదు అంటున్నారు. చాలా దూరం ప్రయాణించాల్సిన అవసరం వచ్చినప్పుడు మాలాంటి దివ్యాంగులు ప్రయాణమంతా నిలబడి ఉండాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది అని పలుమార్లు కండక్టర్లకు చెప్పినప్పటికీ వారి పట్టించుకోవడం లేదు. ఆర్టీసీ కండక్టర్లను బ్రతిమిలాడిన మా గోసను వారికి చెప్పిన మేమేం చేయలేము అలాంటప్పుడు మీరు ముందు వచ్చి కూర్చోవచ్చు కదా అని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. ఎంతోమంది దివ్యాంగులను కులము మతము అనే భేదం లేకుండా సదరన్ క్యాంపుకు తీసుకెళ్లి సర్టిఫికెట్లు ఇప్పించి సహాయం చేపించానని కొండారెడ్డి తెలిపారు. ఆర్టీసీ బస్సు ఫ్రీగా ఉందని కండక్టర్లు కనీస గౌరవం కూడా మాకు ఇవ్వటం లేదు. మా బాధ, ఇబ్బంది ఆర్టిసి సిఎండి, ఎండి. మేనేజర్ కి దివ్యాంగుల తరఫున విన్నపములు చేస్తున్నాము. అయ్యా మాకు కేటాయించిన చీట్లోనే మమ్మును కూర్చొనిచ్చు లాగున చూడాలని బ్రతిమలాడుతున్నాము. మా దివ్యాంగుల కోసం మందకృష్ణ మాదిగ అన్న పెన్షన్ల కొరకు ఎంతో కృషి చేస్తున్నారని మా తరఫున మందకృష్ణ మాదిగ అన్నకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

# లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి



**టేకులపల్లి జూలై 7 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో లంబాడీలకు స్థానం కల్పించి, మంత్రి పదవి ఇవ్వాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన జిల్లా కమిటీ జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన టేకులపల్లిలో సోమవారం జరిగింది. ప్రేమ్ చంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అంటే లంబాడీలను రాజకీయంగా అణిచివేయడమేనని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది లంబాడీల ఆత్మగౌరవ సమస్యని, ఈ సమస్య పట్ల ముఖ్యమంత్రి వెంటనే స్పందించి లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇవ్వాలని ఆత్మగౌరవ పోరాటం చేస్తున్న సేవాలాల్ సేన కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగానే వాడుకుంటుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న గిరిజన సమస్యలను పరిష్కారానికి సేవాలాల్ సేన జిల్లా కమిటీ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ చేసుకోవడం జరిగిందని ఉన్నారు. అందులో భాగంగానే ఈనెల 14న కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు షరతులు చేయాలని నిరవధిక దీక్ష చేపట్టాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. ఈ దీక్షకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అన్ని ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సేవాలాల్ సేన సంఘాన్ని పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని జిల్లా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రజార కార్యదర్శి జరుపల లాలు నాయక్, జిల్లా నాయకులు బాలు నాయక్ పాల్గొన్నారు.

# టెంపుల్ సిటీగా భద్రాచలం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- దేవస్థానం మాడవీధుల విస్తీరణ పనుల పరిశీలన





**భద్రాచలం జూలై 7 నవభూమి ప్రతినిధి:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పాత పూర్వ వైభవంగా తేవడానికి భూ సమస్య ఉండుటవలన దేవస్థానం అభివృద్ధి చేయడానికి జాప్యం జరిగిందని, దేవాలయం మాడవీధుల చుట్టూ ఉన్న ఇంటి యజమానులు సమ్మతించటంతో కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేయడంతో మాడవీధుల విస్తరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

సోమవారం నాడు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సేకరణ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న మాడ వీధుల ఇంటి యజమానులను ఒప్పించడానికి రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు శ్రమించి ఎంతో కృషి చేసిందని అన్నారు. అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, దేవస్థానం అభివృద్ధి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 33 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఇంకా నాలుగు కుటుంబాలు మిగిలిపోయాయని ,వారికి కూడా నిధులు ఇప్పించి మాడవీధుల విస్తరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో చేసి దానికి సంబంధించిన ఫైలును సీఎం దృష్టికి తీసుకొని పోయి, దేవదాయ శాఖ ఆగమ పండితుల ప్రకారము దేవస్థానం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు నష్టం జరగకుండా మాడవీధులలో నివాసం ఉన్న కుటుంబాలకు మంచి జరిగేలా వారికి ఇండ్లు ఇప్పిస్తామని, జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని మాడవీధుల యజమానులు కోరినట్లు తన దృష్టికి వచ్చిందని, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరఫున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు.

**శిలా ఫలకం కొరకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

అంతకుముందు భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు వరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో కోటి 15 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు నిర్మాణం చేపట్టే శిలాఫలకాన్ని ఆయన శంకుస్థాపన చేసి, దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను పరిశీలించి మాడవీధుల పక్కన ఉన్న హోటల్లో జిల్లా అధికారులతో కలిసి టీ తాగుతూ కాసేపు సేద తీరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ జగదీష్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఈ ఈ సత్యనారాయణ, డి ఈ ఇర్ఫాన్, ఏఈ శ్రీరామ్, మిషన్ భగీరథ ఏఈఈ రాజారావు, జిపి ఈవో శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో అబ్దుల్ అజీజ్‌కి సన్మానం



**బూర్గంపాడు జులై 7 నవభూమి:** బూర్గంపాడు మండలంలోని ఐటీసీ పేపర్ బోర్డు పరిశ్రమలో గత 30 సంవత్సరాలుగా సేవలందించి రిటైర్మెంట్ అయిన అబ్దుల్ అజీజ్ భాయ్ జమాతే ఇస్లామీ హింద్ సారపాక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంకిత భావంతో 30 సంవత్సరాలు కార్మికులుగా సేవలందించి కార్మిక అభివృద్ధితో పాటు పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడినటువంటి అజీజ్ భాయ్ ఎందరికో ఆదర్శప్రాయులని కొని ఆడారు. ముఖ్యంగా 30 సంవత్సరాల కార్మిక జీవితంలో ఐటిసి పేపర్ బోర్డులో వేతన ఒప్పందాల్లో సలహాలు సూచనలు చేస్తూ మంచి వేతన ఒప్పందాలు జరగటానికి ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి సభ్యులు జనాబ్ అబ్దుల్ ముర్తాజ, దావత్ మస్జిద్ అధ్యక్షులు మహమూద్ ఖాన్, ఐటిసి పి ఎస్ పి డి కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ సలీం, బషారత్, జమాతే ఇస్లామిక్ హింద్ సారపాక సభ్యులు జహీర్ పాషా, సైదుద్దీన్ కార్మిక సోదరులు అక్బర్, సోహెల్ పాషా, సాబీర్ బాబా, షేక్ ఇమామ్, మజీద్ భాయ్, బదిలీ అజిజ్, మోయిన్ పాషా కార్మిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన సేకరణలో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

## బహుమతి అందజేసిన ఎమ్మెల్యే జారె




**అశ్వారావుపేట టౌన్ జూలై 7 నవభూమి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో విత్తన సేకరణ చాలెంజ్ నిర్వహించారు ఇందులో భాగంగా అశ్వరావుపేట కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన విత్తన సేకరణ చాలెంజ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 20 కేజీల విత్తనాలను సేకరించి సముదాయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు పాఠశాల స్థాయిలో అధికంగా విత్తనాలు సేకరించి ఏడవ తరగతి చదువుతున్న రామ సత్య సతీష్ ప్రథమ స్థానంలో నిలి చాడు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఈ విద్యార్థి కి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ బహుమతిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన సేకరణ లో విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి ఆ విషయాన్ని పదిమందికి తెలియచేయాలని తద్వారా మొక్కలు నాటే ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత మండల అధికారులు , అటవీ సిబ్బంది,,ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అక్రమ వెంచర్ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** మంగంపేట గ్రామంలోని సర్వే నెంబర్ 36లో బెస్ట్ వేంచర్ అనే సంస్థ నిర్మాణాలు చేపడుతుంది.

# పది గంటల పని జీవోపై భగ్గుమన్న ఇల్లెందు జేఏసీ

**ఇల్లెందు జులై 7 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం లేబర్ కార్యాలయం వద్ద జీవో నెంబర్ 282, సర్కులర్లను చింపి తగలబెట్టడం జరిగింది. జూలై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సోమవారం మున్సిపల్, హమాలి, సింగరేణి జైకే సివిల్ గేట్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎల్ఐసి, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్ లలో ఆయా మేనేజర్లకు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం జరిగిన మీటింగ్లో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ శంకర్ అధ్యక్షత జరిగిన మీటింగ్లో సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శి భాస శ్రీనువాస్, సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి రాసుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూడా మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు అమలు జరుపుతున్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేసే దానిలో భాగంగానే 10 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే విధంగా రాష్ట్రంలో 282 జీవోను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ 282 జీవో సంగతేందో చెప్పాలని ప్రశ్నిస్తున్నాం. మోడీ విధానాలను బలంగా ప్రతిఘటించాల్సిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అమలు జరిపే విధంగా అడుగులు వేయడం దురదృష్టకరం. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తే కార్మికవర్గం క్షమించదన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రి,



ఎమ్మెల్యేలు ఎంపీలు, జూలై 9న సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనివిధానాన్ని ప్రవేశ పెడుతూ జారీ చేసిన జీవో నెంబర్ 282 దేశభక్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సంఘటిత అసంఘటిత కార్మికులంతా జూలై 9 సార్వత్రిక సమ్మెలో పాల్గొని ఐక్యతను ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ గేట్ మీటింగ్, జీవో కాపీల దగ్ధం కార్యక్రమంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, జిల్లా అధ్యక్షులు కే సారంగపాణి, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు, నాగరాజు, మహమూద్, ఇఫ్టూ జిల్లా నాయకులు నరసింహారావు, రావూరి ఉపేందర్, తదితర జేఏసీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.










# సిఐటియు ఆధ్వర్యంలో పది పని గంటలు జీఓ కాపీల దగ్ధం

- 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి
- 4 లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి
- సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్




**ములకలపల్లి జులై 7 నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం 8 పని విధానాన్ని ఎత్తేసి 10 గంటలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రహదారిపై సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ కాఫీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఎత్తేసి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో బాగంగా 10 గంటలకు పెంచుతూ జీఓ జారీ చేసిందని ఈ నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ కి పతనం ఖాయమని హెచ్చరించారు. కార్మికుల కష్టం చెమట చుక్క రక్తపు బొట్టు నుంచి ఎందరో కార్మికుల బలిదానాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పని గంటలు పెంచితే కార్మిక వర్గం చూస్తుఊరుకోదని పెంచిన పని గంటలు తగ్గించే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై పోరుకు సిద్ధం అవ్వాలని అన్నారు.పని గంటలు 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 9 న జరిగే సార్వత్రిక సమ్మె లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బుగ్గా వెంకటమ్మ నర్సమ్మ, సోయం కృష్ణ, మేకల రమేష్, మద్దూరి వెంకట్రావు, కాంపసాటి నాగరాజు, రాజు, లక్ష్మయ్య, కృష్ణ, రత్తమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా! మా గోస పట్టించుకొనే నాథుడే లేరా





**బూర్గంపాడు జులై 7 నవభూమి:** విష జ్వరాలతో బాధపడుతున్న అంజనాపురం కాలనీ వాసులు. బూర్గంపాడు మండల పరిధిలో అంజనాపురం గ్రామపంచాయతీ పీరియాసన్ అఫ్ బాధ్య బజారు లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వానలకు వచ్చిన వర్షపు నీరు ఎటు పోయే మార్గం లేక అక్కడే నిల్వ ఉండడం వలన విష జనాలు మరియు డెంగు వంటి భయంకర వ్యాధులతో ఈ బజారు వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం సెక్రెటరీ, ఎంపీడీవో, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు పరిశీలించి గ్రామపంచాయతీ సెక్రటరీ తగిన సూచనలు చేయడం జరిగినది. ఇట్టి సమస్యను పది రోజుల లోపల పరిష్కారం చేయవలసిందిగా ఆదేశించారు. సీజనల్ గా వచ్చే వ్యాధుల నుండి కాపాడుకోవాలంటే ఇంతవరకు బ్లీచింగ్ పౌడర్, నీళ్లు నిలువ ఉన్న చోట దోమల మందు చల్లడం వంటివి చేయటం లేదు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్యం వలన ఆ సమస్య అట్లానే ఉండిపోవడం కారణంగా ఈ సంవత్సరం తీవ్ర రూపం దాల్చినది. నాయకులు మరియు అధికార యంత్రాంగం దీనిని పరిశీలించి న్యాయం చేయగలరని వేడుకుంటున్నాము

# ప్రగతి విద్యా నికేతన్ కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మ రెడ్డి కన్నుమూత

## సంతాపం తెలిపిన ట్రస్మా నాయకులు



**బూర్గంపాడు జులై 7 నవభూమి ప్రతినిధి:** బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని ప్రగతి విద్యా నికేతన్ కరస్పాండెంట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర నాయకులు సానికొమ్ము బ్రహ్మ రెడ్డి సోమవారం రాత్రి మరణించారు. ఆదివారం గుండె పోటు రాగా కుటుంబ సభ్యులు ఆసుపత్రి కి తరలించారు. చికిత్స చేస్తున్న క్రమంలోనే ఆయన సోమవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో మరణించారు. ఆయన మరణ వార్త తెలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ ఒక్క సారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. బ్రహ్మ రెడ్డి మరణం విద్యా రంగానికి తీరనిలోటని పలువురు పేర్కొంటున్నారు. బ్రహ్మ రెడ్డి మరణం పట్ల ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా నాయకులు మణుగూరు యూసఫ్, పాల్వంచ కృష్ణ, ముర్తుజా, సోందు సాహెబ్, ఇల్లెందు డివిజన్ నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్, వెంకటస్వామి, నామా సుధాకర్, అశ్వారావుపేట చలపతి, ప్రవీణ్, రాంబాబు, ఏ వన్ ప్రసాద్, దమ్మపేట నర్సన్, కొత్తగూడెం ట్రస్మా నాయకులు వెంకన్న, విజయ్, రమేష్, భద్రాచలం ట్రస్మా నాయకులు రవికుమార్, శ్రీధర్ రెడ్డి, రమణ, సిద్దార్థ శ్రీను, బి ఎన్ ఆర్ తదితరులు తమ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# 12న పాల్వంచలో సిపిఐ పట్టణ 19వ మహాసభ

## ■ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం





**పాల్వంచ జులై 7 నవభూమి ప్రతినిధి:** జూలై 12న జరగనున్న సీపీఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ ప్రాంతంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. జూలై 12న పట్టణ పరిధిలోని లారీ అసోసియేషన్ హాల్ నందు మహాసభ నిర్వహించనున్నట్లు, పట్టణ పరిధిలోని ప్రతి వార్డు నుండి కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని పట్టణ మహాసభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీ పద్మజ, డీ సుధాకర్, నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, ఉపేంద్ర చారి, మన్నెం వెంకన్న, జకరయ్య, రెహమాన్, వాడే లక్ష్మీ, గాలి పద్మ, లక్ష్మీ, రాకేష్, గిరి, కుర్రు రమేష్, వై వెంకట్రామయ్య, రవి, వెంకన్న, ఆదినారాయణ, కరీం తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల సేకరణలో మండలంలో ఫస్ట్

## ■ ప్రథమ బహుమతి సాధించిన బొల్లోరిగూడెం ఉన్నత పాఠశాల



**పాల్వంచ జులై 7 నవభూమి ప్రతినిధి:** విద్యార్థుల ద్వారా విత్తనాల సేకరణ క్లబ్ లో భాగంగా సోమవారం పాల్వంచ ఎంఆర్సి లో నిర్వహించిన పోటీలో మండల స్థాయిలో పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో రూ 5వేల రూపాయలు గెలుచుకున్నారు. ఈనెల 4వ తేదీన పాల్వంచ మండల పరిధి లోని ఐదు కాంప్లెక్స్ స్థాయిలో విత్తన సేకరణలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రథమంగా నిలిచిన ఐదు పాఠశాలలు పాల్గొనగా పాల్వంచ ఉన్నత పాఠశాలకు బహుమతి వరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాను సారంగ విద్యార్థులలో విత్తన సేకరణ దాని ప్రాముఖ్యతను తెలియజేయాలన్న ఉద్దేశంతో పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో విత్తనాల సేకరించాలని తెలుపగా, కలెక్టర్ ఆదేశానుసారం కాంప్లెక్స్ స్థాయిలో విజేతగా పొందినటువంటి విద్యార్థులకు పాల్వంచ మండల స్థాయిలో పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీ నందు బోల్లూరిగూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారుగా 79 కి పైగా విత్తన రకాలను, 400 కేజీల పైగా విత్తనాలను సేకరించి మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందడం జరిగిందని విద్యాధికారి రామూర్తి తెలిపారు. ఇలా విద్యార్థుల సేకరించటం ద్వారా విత్తనాల రకాలను వాటి ప్రాధాన్యతను తెలుసుకోవడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో త్వరలో జరిగే పోటీలకు పాల్వంచ ఉన్నత పాఠశాల పాల్గొననున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీరామ్మూర్తి, నోడల్ అధికారి బి ప్రకాష్ రావు ట్రైనింగ్స్ ఆర్ పి రాజశేఖర్, సి ఆర్ పి లు చందు, కిషన్, గంగరాజు, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘ కాలిక వ్యాధులకు సిద్దార్థ హెల్త్ సెంటర్‌లో పరిష్కారం

## ■ సెంటర్ నిర్వాహకులు పిసివి స్వామి, లింగాల వెంకన్న, ఉదయ్



**ఇల్లెందు జులై 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలోని సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులు వక్తలు పాల్గొని ఆరోగ్య విషయాలపై ప్రసంగించారు. ప్రకృతి వైద్యులు ఎల్ వెంకన్న మాట్లాడుతూ అనేక దీర్ఘ కాలిక వ్యాధులకు పరిష్కారాన్ని చూపేందుకు ఈ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని పొంది అనారోగ్యం నుండి ఆరోగ్యవంతులుగా మారేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ సెంటర్ ను ప్రజలంతా ఉపయోగించుకోవాలని కోరారు.. ప్రకృతి ఆరోగ్య కేంద్రం ఖమ్మం నిర్వాకులు, ప్రకృతి వైద్యులు, నాడీ తెరపిస్ట్ పి సి వి స్వామీజీ మాట్లాడుతూ ఇల్లందులో ప్రతి ఆదివారం నేచురోపతి, ఆక్యుపంచర్ వైద్య విధానంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ అనారోగ్య సమస్యలపై వైద్యం అందిస్తామన్నారు. స్వల్పకాలిక సమస్యలతో పాటు సీజనల్ వ్యాధులను పంచభూతాలకు అనుగుణంగా జీవించడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆక్యుపంక్చర్, నేచురోపతి, నాడీ తెరపిస్టు ద్వారా వైద్య విధానాన్ని అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు సెంటర్ తో పాటు హైదరాబాద్, ఎన్టీఆర్ జిల్లా వత్సవాయిలోనూ మా సెంటర్లో నడుస్తున్నాయని తెలిపారు. ఆయా సెంటర్లో తాను రెండు రోజులకోకసారి వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ సెంటర్ ను ప్రజలు తమ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో సాహిత్యంలో డాక్టరేట్ అవార్డు గ్రహీత కొమరె సాకి, ప్రముఖ ప్రకృతి వైద్యులు ఉదయ్, రచయిత ఎర్రబెల్లి కృష్ణయ్య, కాంగ్రెస్ మహిళా నాయకురాలు వరలక్ష్మి, గాయకులు శ్రీకాంత్, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుందర్ పాల్గొన్నారు

# కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న గొల్లపూడి జగదీష్











**కొత్తగూడెం జులై 7 నవభూమి జిల్లా బ్యూరో:** కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సోమవారం ఉదయం యూనివర్సిటీలో జరిగింది. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులతో సమావేశం అయ్యారు. పాలక మండలి సభ్యులతో గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా ఉన్న కొత్తగూడెం లోని కృష్ణవేణి విద్యా సంస్థల అధినేత గొల్లపూడి జగదీష్ కూడా గవర్నర్ తో పాటు పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యా రంగంలో సుధీర్ఘ అనుభవం ఉన్న జగదీష్ కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా ఉంటూ యూనివర్సిటీ కి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. సోమవారం నాటి పాలక మండలి సమావేశంలో గవర్నర్ తో పాల్గొనే అవకాశం రావడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పలువురు విద్యాభిమానులుగొల్లపూడి జగదీష్‌కి అభినందనలు తెలియజేశారు. విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉండాలనే ఉద్దేశ్యంతోనే తన సలహా సూచనలు ఉంటాయని ఈ సందర్భంగా జగదీష్ అన్నారు

# ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎన్ఎస్‌యుఐ వినతి

**కూకట్‌పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** ఇంజనీరింగ్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు వెంకటస్వామి అన్న ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ నాయకుడు రాకేష్, జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్‌యుఐ నాయకులు సన్నీ ఇమాన్యుయేల్, సలీమ్‌లు కలిసి యూనివర్సిటీ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావును సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థుల నుండి అనవసరంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు

# ప్రకృతి వైద్యానికి దక్కిన గౌరవం

■ ప్రకృతి వైద్యులు సుగుణారావుకు ఘన సన్మానం





**కొత్తగూడెం జులై 7 నవభూమి ప్రతినిధి:** గత పది సంవత్సరాల నుండి ప్రకృతి వైద్యం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్న హీలర్ జి. సుగుణారావును ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా పూలదండలతోసత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారికి కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, గౌరవ అతిధి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రజా కవి జయరాజు, ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రమేష్ బాబు, వేదిక కన్వీనర్ జెబి శౌరి, నిర్వహణ కమిటీ సభ్యులు మారపాక రమేష్, యెర్ర కామేష్, కూసపాటి శ్రీనివాస్ అతిధులు బిక్కసాని నాగేశ్వరరావు, ధర్మారావు, నాగ సీతారాములు, మండే వీర హనుమంతరావు, మేదర వెంకట ముత్యం, గడ్డం రాజశేఖర్ తదితరుల చేతుల మీదుగా జ్ఞాపికను అందించారు. చిన్నారులు నైనిక రజ్వా , మహమ్మద్ ఆఫాన్ లు మొక్కలను అందించారు. కాగా తొలుత కన్వీనర్ జెబి శౌరి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రకృతి ఆశ్రమాన్ని నిర్వహిస్తూ ఆల్టర్నేటివ్ తెరపిస్టుగా ఉచితంగా వైద్యాన్ని సామాన్యులకు చేరువ చేయడమే కాకుండా సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఎంపిక చేసామని వెల్లడించారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

■ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి

■ పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ

■ ఫీజుల కోసం విద్యార్థులు అప్పులు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించదా?

■ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయండి





**పాల్వంచ జులై 7 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి తమ చదువులు కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని పి డి యస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పి డి యస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను, ఫీజు పథకాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించాల్సిన అవసరం ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం అరకొర నిధులను కేటాయించి విద్యార్థులను సమస్యల వలయంలోకి నెట్టి రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు నిలిపివేయడంతో విద్యార్థులు అప్పులు చేసి తమ చ దువులను కొనసాగిస్తున్నారని అన్నారు. విద్యాసంస్థలు పరీక్షలు నిర్వహించలేమని తెలిపిన నిమ్మకు నీరెత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎలాంటి ఫీజు నియంత్రణ లేకుండా ఫీజులను విచ్చలవిడిగా తీసుకుంటూ కోట్ల రూపాయల ఆదాయాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు పోగేసుకుంటుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుంది తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని ప్రైవేటు విద్యాసంస్థలు ఎల్ కేజీ యూకేజీ విద్యకు లక్షల రూపాయలు విచ్చలవిడిగా వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదన్నారు. పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫాంల పేరుతో వ్యాపారాలు జోరుగా కొనసాగిస్తున్నా, విద్యా శాఖ అధికారులు స్పందించడం లేదని తక్షణమే ఫీజు నియంత్రణ చట్టం అమలయ్యే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏవో రామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగేల శివ, భానోత్ నరేందర్, ఎ. పార్థసారధి, అబ్దుల్ గని, అఖిల్, శ్రావణి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలి

**పఠాన్‌చెరు – నవభూమి ప్రతినిధి–** రామచంద్రాపురం ఈఎస్ఐ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఈఎస్ఐ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఈఎస్ఐ హాస్పిటల్ గౌరవాధ్యక్షులు నాయని నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద పని చేస్తున్నటువంటి కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఈ విషయంపై కలెక్టర్, సూపరిండెంట్,లేబర్ కమిషనర్ కు అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటికి పరిష్కారం కాలేదని అన్నారు.చాలీచాలని జీతాలతో పని చేస్తున్నటువంటి కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది అని అన్నారు.

# కూతురిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

**ఖమ్మం క్రైం, నవభూమి, జూలై 7:** వివాహేతర సంబంధంతో తన11 ఏళ్ల కూతురిని హత్య చేసిన ఘటనలో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ గౌరవ న్యాయమూర్తి యం. శ్రీనివాసరావు (VI వ ఏ డి జె కోర్టు సత్తుపల్లి) తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళ్లితే ఖమ్మం జిల్లా బోనకల్లు గ్రామానికి చెందిన పాలేపు సునీత (32 సం,,) అనే వివాహిత తన మామ (భర్త తండ్రి) అయిన పాలేపు నరసింహారావు (65,,) తో అక్రమ సంబంధం పెట్టుకొని, 2022 ఫిబ్రవరి 8న ట్రాలీ డ్రైవర్ అయిన భర్త హరికృష్ణ బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో వీరిద్దరూ కలసి వుండగా పెద్ద కుమార్తె చూసిందని, ఏలాగైన అడ్డు తొలగించాలని ఉద్దేశ్యంతో మెడకు వైరు వేసి లాగారు. ఆనంతరం భర్తకు ఫోన్ చేసి పెద్ద కుమార్తె ఆరోగ్యం బాగలేదని చేప్పి 108 అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే చనిపోయిందని డాక్టర్లు ధృవీకరించడంతో పోస్ట్ మార్టమ్ నిమిత్తం మార్చురికి తరలించారు. హాస్పిటల్ కు చేరుకున్న భర్త హరికృష్ణ కూతురు మెడపై నల్లగా కమిలినట్లు వుండటంతో స్థానిక బోనకల్లు పోలీస్ స్టేషన్ లో 2022 ఫిబ్రవరి 9న ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాస్తవాలు కనిపెట్టి పాలేపు సునీత, నరసింహారావులను అరెస్ట్ రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఎస్ కె. అబ్దుల్ పాషా వాదించారు. విచారణ అధికారులు. సిఐ ఓ మురళి, ఎస్ఐ కవిత, కోర్టు కానిస్టేబుల్ బి. అరవింద్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు

# విత్తన సేకరణలో కాంప్లెక్స్ పరిధిలో ప్రథమ స్థానంలో మద్దికొండ స్కూల్



**అశ్వారావుపేట రూరల్ జూలై 7 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలలో విత్తన సేకరణ చాలెంజ్ నిర్వహించారు. మొత్తం 12 రకాల గింజల రకాలను ఈ ఛాలెంజ్ లో భాగంగా సేకరించాలని నిర్ణయించారు. అందుకుగాను అచ్యుతాపురం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న అన్ని స్కూల్స్ తో పోటీపడి ఎంపీపీ ఎస్ మద్దికొండ మొత్తం 12 రకాల గింజలను సేకరించినందుకుగాను ప్రథమ స్థానం సాధించడం జరిగింది. ఈ విషయాన్ని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు షాహినా బేగం తెలియజేశారు. మద్ది కొండ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణి పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలి
- మండల స్థాయిలో అధిక సమస్యలు పరిష్కారం కావాలి





**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 07:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2025 జనవరి నుండి ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న185 ప్రజావాణి దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం కలిగించాలని తెలిపారు. జిల్లా అధికారులు ప్రతి వారం మండల అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్షించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో సమర్థవంతంగా చేపట్టాలని, ప్రజల సమస్యలు చాలా వరకు మండలంలోనే పరిష్కారం కావాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలకు సంబంధించిన సామూహిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఒక అడుగు ముందుకు వేసి పని చేయాలని అన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న గ్యాప్స్ ను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి చెక్ లిస్ట్ తయారు చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఫీడ్ బ్యాక్ అందించాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ) కాలనీ వాసులు సర్వే నెంబర్ 147, 148, 149 లో గత 11 ఏళ్లుగా భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ 2 వేల కుటుంబాలకు వంద గజాలు చొప్పున ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, త్రాగునీరు, కరెంట్ వంటి మౌలిక వసతులు కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రజలు పడుతున్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పర్వత నాగమణి తన కుమారుడు శ్రీరామ్ 6వ తరగతి చదువుతున్నాడని, నాయకన్ గూడెం గురుకులంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, బీసీ సంక్షేమ శాఖ ఆర్.సి.ఓ. రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన చల్లా తిరుపతమ్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన ఎం. మల్లేశ్వరి తాను పిజి డిప్లమా కంప్యూటర్ చేసి ఉన్నానని, ప్రైవేట్ కంపెనీలో ఐదు సంవత్సరాల పాటు పని చేశానని, ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ అసిస్టెంట్ గా పని చేశానని, పిఎంకెవివై సర్టిఫికెట్ ఉందని, ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వైరా మండలం గండగలపాడు గ్రామ ప్రజలు జాతీయ రహదారి వల్ల భూములు కోల్పోయిన రైతులకు మిగిలిన భూములకు వెళ్లేందుకు మార్గం లేదని, జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు, పంట కాలువలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ ఖమ్మంకు రాస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పది రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.చింతకాని మండలం రైల్వే కాలనీ గ్రామస్తులు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవనం రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూములలో నిర్మించాలని, జి.పి. భవనం నిర్మాణం కోసం ప్రైవేటు స్థలాలను సేకరించవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కారేపల్లి, నవభూమి, జూలై7:** పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం పనిచేస్తూ కేంద్ర బిజెపి ఉద్యోగ కార్మిక కర్షక రైతాంగ హక్కులకు తీవ్ర నష్టం చేస్తుందని కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడలు వెంటనే రద్దు పరచాలని జుల్కై 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం భాగం రామనర్సయ్య భవన్లో సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో తెలంగాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జిల్లా భూక్య సక్రనాయక్ రైతు కూలీ సంఘం నాయకులు గూగుల్లోతు తేజనాయక్ పి ఓ డబ్ల్యు నాయకురాలు వై జానకి మాట్లాడుతూ కేంద్రం అధికారంలోకి కొనసాగుతున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్యోగ కార్మిక కర్షక రైతాంగ సమస్త ప్రజలు హక్కులను హరిస్తుందని ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం రద్దుపరిచి సంఘం పెట్టుకునే హక్కు లేదు అంటూ కనీస వేతన చట్టాన్ని అమలు చేయకపోగా స్కీం వర్కర్ల ఉద్యోగ భద్రతకే ముప్పు తెచ్చిందని ప్రభుత్వ పరిశ్రమలను.వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు ధారాధత్వం చేస్తూ కార్మిక హక్కులను రద్దు పరచి నాలుగు లేబర్ కోడ్స్ నల్ల చట్టాలను తీసుకువచ్చిందని నష్టదాయకమైన ఈ విధానాలను మానుకోవాలని ఆషా అంగన్వాడి మధ్యాహ్న భోజనం తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000 నిర్ణయించాలని రైతాంగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని నిధులు కేటాయించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 9న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రైతంగా వ్యవసాయకార్మిక మహిళ విద్యార్థి నిరుద్యోగ సమస్త ప్రజలు పాల్గని మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన లో భాగస్వామ్యం సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# బంజార గిరిజనులకు సీత్లా పండుగ శుభాకాంక్షలు

### బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు



**జూలురుపాడు, జూలై 07 (నవభూమి ప్రతినిధి)–** వర్షాలు నిండుగా కురవాలని పాడి పంటలు బాగా పండాలని ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు వ్యాపించ కుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుతూ బంజారాలు నేడు జరుపుకునే సీత్లా భవాని (దాటుడు) పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ శుభ తరుణంలో ప్రజలకు మేలుకలగాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కోరుతూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవమైన సీత్లా భవాని పండుగ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలలో బంజారులు ప్రతి సంవత్సరం జూలై నెలలో అంగరంగంగా వైభవంగా జరుపుకుంటారని అన్నారు. సమాజ హితం కోసం బంజారాలు చేసే పూజల ద్వారా ప్రజలందరికీ శుభం కలుగాలని గిరిబాబు కోరుతూ బంజారా ప్రజలను అభినందించారు.

# ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా చాంద్ పాషా



**జూలూరుపాడు, జూలై 07 (నవభూమి ప్రతినిధి)–** మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషా భద్రాద్రి జిల్లా ఏ ఐ వై ఎఫ్ సహాయ కార్యదర్శి ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన జిల్లా రెండవ మహాసభ లో ఎన్నిక జరిగింది. షేక్ చాంద్ పాషా ఏ ఐ యస్ ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేశారు. ఈ ప్రాంతంలో అనేక వామ పక్ష ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఆయన సేవలను గుర్తించిన సి పి ఐ పార్టీ యువజన విభాగానికి ఎంపిక చేసింది. తన పై నమ్మకముంచి జిల్లా సహాయ కార్యదర్శిగా ఎంపిక చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

### టియూసిఐ నాయకులు ఏదులాపురం గోపాలరావు



**జూలురుపాడు, జూలై 07 (నవభూమి ప్రతినిధి)** ఈనెల 9వ తేదీన జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం కేంద్రంలో ఆటో కార్మికులతో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయుట వలన ఆటో కార్మికుల జీవితాలు తారుమారు అయ్యాయని కిరాయిలు లేక బ్రతుకు బండిని ముందుకు నడిపలేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిపెస్టో లో ప్రకటించినట్లు ఆటో కార్మికులకు నెలకు పన్నెండు వేల రూపాయలు అర్థిక సహాయం అందించాలని గోపాలరావు డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయాలని కోరారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ కార్మిక అనుబంధ అటో వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రాయల సిద్ధు,కార్మికులు మోటపోతుల ఆనంద్, కొండా సత్యనారాయణ,మధు,మోతిలాల్,మందా లక్ష్మి నారాయణ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగును అడ్డుకున్న ఫారెస్టు అధికారులు

### ■ ప్లాంటేషన్ పోడును సందర్శించిన డీఎఫ్‌వో





**కారేపల్లి, నవభూమి, జూలై07:** కారేపల్లి మండలం మాణిక్యారరావ్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు లో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్ పోడుకు ప్రత్యామ్నాయం పోడు చూపుతామని 2020 సంవత్సరంలో 60 మంది పోడు దారుల నుండి 50 హెక్టార్లు పోడును సేకరించిన ఫారెస్టు అధికారులు, బాధితులకు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా తాత్సర్యం చేయటంతో ఐదేండ్లుగా పోడు వివాదం రగులుతునే ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పోడు సమస్యకు పరిష్కారం చూపుతామని కాలం వెళ్లదీస్తుండటంతో చేసేది లేక పోడుదారులు తమ పోడును సాగు చేసుకోవటానికి ప్లాంటేషన్ ప్రాంతానికి చేరుకోని ప్లాంటేషన్ పోడులో అరకలు కట్టి సాగు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు ఆప్రాంతానికి వెళ్ళి పోడుసాగుదారులను అడ్డుకున్నారు. దీంతో పారెస్టు, పోడుదారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అదే క్రమంలో హక్కు పత్రాలు ఉన్న రైతు తమ పోడులో ఎరువులు వేయటానికి వెళ్లుతుండగా అతనిని సైతం ఫారెస్టు అధికారులు ఆపటంతో రైతులు అగ్రహంతో వాగ్వివాగం దిగారు. ప్లాంటేషన్ కు తమ పోడును ఇస్తే ఫారెస్టు అధికారులు తమను మోసం చేసి పేదలమైన తమకు పోడు భూమి లేకుండా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము గతంలో సాగు చేసిన పోడును తమకే కావాలని పట్టుపట్టారు. విషయం తెలుసుకున్న జిల్లా ఫారెస్టు అధికారు ప్లాంటేషన్ ప్రాంతానికి చేరుకోని విచారించారు. డీఎఫ్‌వో పోడుదారులు తమ సమస్యను విన్నవించారు. ప్లాంటేషన్ చుట్టు హక్కుపత్రాలు ఉన్న పోడు ఉందని వాటికి తమ భూములే రికార్డులలో హద్దులుగా ఉన్నాయని డీఎఫ్‌వో చూపారు. ప్లాంటేషన్‌కు కొంత భూమి ఇస్తే తమ సమస్య శాశ్వతంగా తీరుతుందని ఆశిస్తే ఫారెస్టు అధికారులు అసలుకే ఎసరు పేడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కొత్తగా వచ్చానని రెండు రోజులలో దీనిపై విచారిస్తాని అప్పటి వరకు ప్లాంటేషన్ లోకి వెళ్లవద్దని పోడుదారులను కోరారు. తాము సాగు చేయకుండా ప్లాంటేషన్ వద్దనే ఉంటామని సమస్యలను త్వరితగతిని పరిష్కరించాలని కోరారు.

**ప్లాంటేషన్ పోడు బాధితులకు న్యాయం చేయాలి, ప్రజాసంఘాలు**

ప్లాంటేషన్ పోడు బాధితులకు ప్రత్యామ్నాయ పోడు చూపు వారి న్యాయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు, కే.నరేంద్ర లు డిమాండ్ చేశారు. ప్లాంటేషన్‌లో 23 మంది రైతులు నష్టపోయారని వారికి ప్రత్యామ్నాయం చూపాల్సిన ఫారెస్టు అధికారులు తాత్సర్యంలో సమస్య జఠిలం అయిందన్నారు. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చే క్రమంలో ప్లాంటేషన్ పోడు దారుల భూములను సైతం సర్వే చేశారని కాని వారికి పట్టాలివ్వలేదన్నారు.

# రాష్ట్రంలో ప్రజారంజక పథకాల అమలు



**కారేపల్లి,నవభూమి, జూలై 7:** తెలంగాణరాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పాలన సాగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలం గేటురేలకాయలపల్లి, జ్యోత్రాంతండా, తవిసీబోడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కారేపల్లిలో జిన్నింగ్ మిల్లులో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్లుగా పేదలకు ఇండ్లు ఇవ్వక పోవటంతో అర్హుల్కైన పేదల నుండి ఇండ్లకు డిమాండ్ పెరిగిందన్నారు. అర్హులందరికి ఇండ్లు ఇవ్వటమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోటా క్రింద 3500, ఐటీడీఏ ద్వారా 800 మొత్తం 4300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. పోడు భూముల సాగు రైతులకు విద్యుత్, బోరు వేయించటం తన విజయమన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 3 నెలలలో పూర్తి చేయాలని లబ్ధిదారులు కోరారు. కేసీఆర్ పదేండ్లు ప్రజల బాధలు పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో పండిరడని, ఇప్పుడు పథకాలు ఇవ్వటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై అబండాలు వేస్తుండని విమర్శించారు. వర్షాకాలం సీజన్‌లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వ్యాదులను ఎదుర్కొవాలని సూచించారు. పెద్ద మండలం కావటంతో గాంధీనగర్ కేంద్రంగా రెండో మండల ప్రతిపాధన ప్రభుత్వ ముందు ఉంచనున్నట్లు తెలిపారు. కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చటంతో పాటు అదనంగా గాంధీనగర్‌లో 30 పడకల అసుపత్రికి ప్రతిపాధన పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో సమస్యలకు కార్యదర్శులే బాధ్యులన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, డీటీ కృష్ణయ్య, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఇరిగేషన్ డీఈ వెంకట్‌నాయక్, ట్రాన్స్‌కో డీఈ, ఎంఈవో జయరాజు, ఏవో బీ.అశోక్, సోసైటీ చెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, దారావత్ భద్రు, బానోత్ దేవ్లానాయక్, దారావత్ వినోద్, ఎండీ.యాకుబ్‌పాష, గుగులోత్ భీముడు, ఎండీ.హనీఫ్ పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ■ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**ములకలపల్లి జూలై 7 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు గొడ్డ రాజు డాక్టర్ గంటా వెంకటేశ్వర్లు, జై భీమ్ నరసింహా, కమ్మపాటి మురళి, కొట్టే శేషు, సిద్దిల వేణు, పింగిలి నాగేశ్వరావు, గొడ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాలు ద్వారా సకల జనులకు మేలు చేశారని ఆరోగ్యశ్రీ పథకం వికలాంగులు వితంతువులు గుండె జబ్బు పిల్లల కోసం ఇలా సమాజానికి సేవ చేయడం సమాజం అండగా ఉండడం ద్వారా వర్గీకరణ సాధించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సన్మానం చేయడం జరిగింది అదేవిధంగా ఆయా గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంటా రాము, కొట్టే శేషు, కాళ్ళ నాగరాజు, ఖమ్మంపాటి మురళి, గొడ్ల పెంటయ్య, ఖమ్మంపాటి వసంత్, ఖమ్మంపటి ప్రసాద్, గొడ్ల రాఘవేంద్ర, గొలమందల నారాయణ, రాయి పుల్లారావు, మండల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట టౌన్ జూలై 7 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం అశ్వరావుపేట మున్సిపాలిటీ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదినం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ అశ్వరావుపేట నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్ లో ఎమ్మార్పీఎస్ జెండాను మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా అక్కడనుండి రింగ్ రోడ్డు వరకు భారీ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ రిజర్వేషన్ల కొరకు జాతి కోసం తమ జీవితాన్ని పణంగా పెట్టి ఏబిసిడి వర్గీకరణ కోసం ఉద్యమాన్ని సాగించిన వ్యక్తి మందకృష్ణ అని ఏబిసిడి వర్గీకరణ అయితే ఎస్సీ ఎస్సీ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయని సమాజంలో వారికి కూడా తగిన గుర్తింపు వస్తుంది అని అనునిత్యం ఆయన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు. సుదీర్ఘ పోరాటం ఫలితమే వర్గీకరణ సాధించడం అని ఎస్సీ కులాలలో చదువుకున్న యువతకు భవిష్యత్తులో ఎన్నో ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలియజేశారు. అదేవిధంగా సామాజిక సేవలో కూడా ఆయన ఎన్నో విధాలుగా అన్ని రకాల ప్రజలకు ఉపయోగపడ్డారు అని తెలియజేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నేత మంద క్రిష్ణ జన్మ దిన వేడుకలు

**జూలురుపాడు, జూలై 07 (నవభూమి ప్రతినిధి)** రాజ్యాంగం కల్పించిన 15 శాతం ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ లను 59 కులాలకు దామాషా నిష్పత్తి ప్రకారం గ్రూపులు గా వర్గీకరించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలు పోరాటం చేస్తూ ఎట్టకేలకు విజయం సాధించింది.సమితి వ్యవస్థాపక దినోత్సవం, ఉద్యమ నేత పద్మశ్రీ మందా క్రిష్ణ మాదిగ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎం ఆర్ పి ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జెండా ఎగురవేశారు. అనంతరం కేకు కోసి మందా క్రిష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు చెంగల గురునాధం,మండల అధ్యక్షులు దెబ్బెందుల సాయి కుమార్,జిల్లా ఇంచార్జి ములకలపల్లి రవి,కో ఇంచార్జి మచ్చా ఏడు కొండలు,చాపల మడుగు నరసింహారావు,దామెర్ల శ్రీకాంత్,ఇడుపుల రాజు,కంచపోగు నరసింహారావు,తంబర్ల నరసింహారావు,నేలాల ప్రదీప్,నల్లగట్ల రాము, గార్లపాటి కృష్ణ ,ఇసంపల్లి కళ్యాణ్,మోదుగు రవి,దెబ్బిందల శ్రీను,ఆకాష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించండి

■ అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం జూల్కె 7 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను సోమవారం ప్రజావాణి లో ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులు కొన్ని**

కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన గోళ్ల రాహుల్ తాను శారీరక వికలాంగుడనని 2020 సంవత్సరం లో డిగ్రీ పూర్తి చేసి ఉన్నప్పటికీ ఉపాధి అవకాశాలు లేక కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నదని తన పరిస్థితిని అర్థం చేసుకొని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు.

ఇల్లందుకు చెందిన బైరి అనసూర్య తన ఇల్లు శిథిలావస్థలో ఉన్నదని, ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు చేసిన ఇల్లును తనకు 60 సంవత్సరాలు అని రద్దు చేశారని, తన స్థానంలో తన కుమారుడికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ పి డి కి ఎండార్స్ చేశారు.

పినపాక మండలం పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆంబోజు వెంకటేశ్వర్లు గృహ జ్యోతి పథకం క్రింద ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకొన్నానని కానీ ఇంతవరకు ఉచిత కరెంటు ఇవ్వడం లేదని తనకు గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు జీరో బిల్లు వర్తింప చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం విద్యుత్ శాఖ ఎస్ఈకి ఎండార్స్ చేశారు

# 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- ■ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ■ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలి
- ■ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వారం రోజులలో పూర్తి చేయాలి
- ■ మధిర పట్టణంలో జిం2 విధానంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక
- ■ ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 07:** జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన పటిష్ట ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. తెలంగాణ విద్య కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ గా అభివృద్ధి చేయాలని, ఎటువంటి పొరపాట్లు రాకుండా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన నిధులను ప్రత్యేకంగా ఎస్.డి.ఎఫ్, సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 12 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు తయారు చేసి తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆమోదం తీసుకుని అవసరమైన పరిపాలన ఉత్తర్వులు జిల్లా స్థాయిలో జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మధిర పట్టణంలో జిం2 మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. 13 ఎకరాల స్థలం గుర్తించామని, అక్కడ 427 ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గుడిసెల్లో ఉంటున్న పేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, సత్తుపల్లి, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కూడా పెండింగ్ ఇండ్ల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక బఫర్ జాబితాతో కలిపి సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డైరీ క్రింద అవసరమైన షెడ్స్ ఉపాధి హామీ క్రింద నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ లోటు పాట్లు సవరించాలని గ్రామస్థుల ధర్నా



**జూలురుపాడు, జూలై 07 (నవభూమి ప్రతినిధి)** విద్యుత్ సరఫరాలో విపరీతమైన లోటు పాట్ల వలన తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నట్లు మండల పరిధిలోని బేతాళపాడు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. లోటు పాట్లు సరిచేయాలని నినాదాలు చేశారు.గ్రామస్థులు మాట్లాడుతూ చిన్నపాటి గాలి వాన వచ్చినా వెంటనే విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారని,రాత్రి వేళ అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారు. దీని వలన రాత్రి వేళ దోమలతో పిల్లలు పెద్దలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు.తక్షణమే విద్యుత్ లోటు పాట్లు సరిచేయాలని వినతి పత్రం సమర్పించారు.తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి సి పి ఎం మండల కార్యదర్శి యాస నరేశ్ సంఘీభావం తెలిపారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, జూలై 07:** తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ను, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో నిలిపి వేసిన వారికి మరో అవకాశం కల్పిస్తూ 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసేలా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పని చేస్తుందని అన్నారు. 14 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ స్కూల్ 10వ తరగతి, 15 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లభిస్తుందని అన్నారు. ఓపెన్ స్కూల్ నందు తరగతులు సెలవు దినాల్లో ఉంటాయని, రెగ్యులర్ గా బయట పనులు చేసుకుంటూ చదువుకోవచ్చని, 10వ తరగతి ఫీజు 1500, ఇంటర్ ఫీజు 1800 రూపాయల లోపు ఉంటుందని అన్నారు. ఈ ఫీజుతో పాఠ్య పుస్తకాలను సైతం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గలవారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ బుక్లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డి.డి. అనిల్,సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గం

- 10 గంటల పనిదినం జీవో 282 ను ఉపసంహరించుకోవాలి
- కలక్టర్ కార్యాలయం ముందు ధర్నా చెసి జీవో కాపీలను దగ్ధం చేసిన కార్మిక సంఘాలు
- జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వివిధ కార్మిక సంఘాల నాయకులు



**పాల్వంచ జులై 7 నవభూమి ప్రతినిధి:** కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్ తో జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాహకాలు చివరి దశకి చేరుకున్న సమయం లో తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ లలో భాగంగా ఉన్న పని గంటల పెంపుని అమలు చేయాలని జిఓ ఇవ్వడం చూస్తుంటే కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడంలో బిజెపి, కాంగ్రెస్ లు దొందు దొందే అని రుజువు అవుతున్న దని ఇఫ్ట్ రాస్త్ర అద్యక్షులు కృష్ణ, సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎజె రమేష్, రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వర్ రావు, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శంకర్ రెడ్డి లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరెట్ కార్తాలయం ముందు తెలంగాణా ప్రభుత్వం తెచ్చిన పది గంటల పని దినం జిఓ ని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 158 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం చట్టాన్ని 12 గంటలకు పెంచుతూ కేంద్ర బిజెపి నిర్ణయం తీసుకున్నదని, ఈ నిర్ణయాన్ని అమలు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్బం 10 గంటల పని దినాన్ని అమలు చేస్తూ జిఓ తీసుకురావడం కార్మికవర్గాన్ని దొపిడీ చేయడం తో పాటు, రాబోయే కాలం లో పని గంటలను 12 గంటలుగా పెంచడం మార్గాన్ని సులభతరం చేయనుకోవడమేనని అన్నారు. కార్మిక విభాగం అంశం రాష్ట్ర పరిధిలో ఉంటే రాష్ట్రాల సంప్రదింపులు, అభిప్రాయాలు తీయనుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఏక పక్షంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లని తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏమీ మాట్లాడకపోవడం, కేంద్రం దారిలోనే రాష్ట్ర ప్రభుత్వం నడవడం కార్మికులను దోపిడీ చేసి, కార్పొరేట్ శక్తుల ఆస్తులను, ఆదాయాలను పెంచడం తప్ప మరొకటి కాదన్నారు. పని గంటలు పెంచడం ద్వారా కార్మికుడి ఆరోగ్యం ప్రమాదం లో పడుతుందని, ముడు షిఫ్ట్ లు ఉండే దగ్గర రెండు షిఫ్ట్ లు ఉంటాయాని, దీనితో ఒక షిఫ్ట్ ఎత్తేసి కార్మికులను మిగులుగా తేల్చి, ఉన్న ఉద్యోగాన్ని, కొలువును తీసేస్తారని అన్నారు. తక్షణమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పది గంటల పని దినం జిఓ రద్దు చేయాలని, లేని యెడల పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సభ అనంతరం రాష్ట్ర ప్రభుత్వ 10 గంటల పని దినం జిఒ ని దగ్ధం చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవి కుమార్, సహాయ కార్యదర్శి కె సత్య కపనిది తులసీరామ్, వినొద, నిరంజన్, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి నగేష్, పాల్వంచ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు,ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు సారంగపాణి, గౌని నాగేశ్వర్ రావు, సంజీవ్, మల్లిఖార్జున్, బిఆర్టియు జిల్లా నాయకులు రామిరెడ్డి, నరసింహారావు, నగేష్ పాల్గొన్నారు.





# సమాజాన్ని ఆలోచింపజేసేదే సాహిత్యం

- ఒకే వేదికపై మూడు పుస్తకాల ఆవిష్కరణ

**ఖమ్మం, నవభూమి జూలై 7 :** సమాజాన్ని ఆలోచింపజేసేదే సాహిత్యమని ఆ దిశగా విస్తృత స్థాయిలో సాహిత్యం వెలువడాల్సి ఉందని పలువురు కవులు, వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ కవి ఏనుగు కిషోర్ బాబు రచించిన అడ్డుగోడలు కథా సంకలనం, నడుస్తున్న చరిత్ర అనే కవితా సంకలనం, కిషోర శతకం అనే మూడు పుస్తకాల ఆవిష్కరణ సభ సోమవారం స్థానిక జెడ్పి మీటింగ్ హాల్లో జరిగింది. నడుస్తున్న చరిత్రను మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు ఆవిష్కరించగా అడ్డుగోడలు పుస్తకాన్ని ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్టు ప్రసేన్ ఆవిష్కరించారు. కిషోర శతకం పుస్తకాన్ని ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు –ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసేన్ అధ్యక్షతన జరిగిన సభలో కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజాన్ని ఆలోచింపజేసేదే సరైన సాహిత్యమని అటువంటి సాహిత్యం రావాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతైనా ఉందన్నారు. కిషోర్బాబు తన రచనల ద్వారా సమాజాన్ని ఆలోచింపజేశారని విభిన్న కోణాల్లో తన రచనల ద్వారా భావాలను వ్యక్తం చేశారన్నారు. మారిన ప్రజల ఆలోచనలను పొందుపర్చడంతో పాటు గత కాలపు గ్రామీణ వాతావరణాన్ని సైతం గుర్తుకు తెచ్చారని కొండబాల తెలిపారు. కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం కిషోర్ పుస్తకాల్లో కనిపించిందని సామాన్య వ్యవహారాల దగ్గర నుంచి పార్లమెంటు జరుగుతున్న తీరు వరకు నిర్భయంగా వాస్తవాన్ని వెల్లడించారన్నారు.

సమాజంలో వచ్చిన మార్పును సువిశిత పరిశీలన చేసిన కిషోర్బాబు వైవాహిక జీవితాలు, అప్పులు, మారిన జీవనశైలి, రాజకీయ –నేతల్లో వచ్చిన




మార్పులు తద్వారా నెలకొన్న పరిణామాలు ఇలా ప్రతి విషయాన్ని విశదీకరించి అటు గద్యం, పద్యంలోనూ వివరించారని తెలిపారు. ప్రసేన్ మాట్లాడుతూ తిరుమలేశుడు మకుటంగా రాసిన కిషోర శతకంలో వాస్తవాలను వెల్లడించారని పేరుకు తిరుమలేశుని పేరుతో భక్తి స్ఫూరించిన వాస్తవికత కవితల్లో చోటు చేసుకుందన్నారు. భౌతిక విషయాలనే కథా వస్తువుగా తీసుకుని మలిచిన తీరు ప్రశంసనీయమన్నారు. సభలో కవి కిషోర్ బాబు మాట్లాడుతూ చిన్నతనం నుంచే రాయడం అలవర్చుకున్నానని సామాజిక విషయాలపైన నా స్పందనను తెలియజేశానని వాటికి అక్షర రూపం ఇచ్చి పుస్తక రూపంలోకి తీసుకు రావడం జరిగిందన్నారు. తొలి పుస్తకాన్ని కిషోర్ మాతృమూర్తి ఝాన్సీకి అందించగా పుస్తక పరిచయాన్ని జనార్ధనసూరి నిర్వర్తించారు. సభలో ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ ప్రస్తుత పరిస్థితులు, వస్తున్న సాహిత్యం అభినందనీయమని పాఠకుల సంఖ్య తగ్గిందని భావించవద్దని మంచి పుస్తకాలకు, సాహిత్యానికి ఎప్పటికీ ఆదరణ కొనసాగుతుందన్నారు. ఈ సభలో కెసిపి సిమెంట్ మేనేజర్ వజ్జా మధుసూదన్, తల్లాడ ఎంపిడివో ఏనుగు సురేష్ బాబు, పలువురు కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# 'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

**కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి జూలై 7 నవభూమి ప్రతినిధి:** 'ప్రజావాణి' దరఖాస్తులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వేగంగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించి న 'ప్రజావాణి'లో వివిధ ప్రాంతాల వచ్చిన ప్రజల నుం చి 48 వినతులు, ఫిర్యాదులు తీసుకొని మాట్లాడారు. ఫిర్యాదు ల్లో అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందిన దరఖాస్తులు 34 ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, బడిబాట, వన మహోత్సవం,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. మహిళలకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్ జీ.వీరారెడ్డి, జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి, డీఆర్డీవో టీ.నాగిరెడ్డి, కలెక్టరేట్ ఏవో జగన్‌మోహన్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. వెటర్నరీవైద్యులు సమయపాలన పాటించకపోవడం తో సీజనల్ వ్యాధులబారిన పడిన జీవాలకు వైద్యం అందడంలేదని,వెంటనే చర్యలు తీసుకోవాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దయా ల నర్సిం హ, మద్దెపురం రాజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్ ఇస్తామ ని చేసిన హామీని అమలు చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నర్సింహ వినతిపత్రం అందజేశారు. వీవోఏ లంచంగా తీసుకున్నట్టు నిరూపణ అయినా ఆమె స్థానంలో కొత్తవారిని నియమించలేదని, వెంటనే కొత్తగా వీవోఏను నియమించాలని యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామానికి చెందిన మహిళలు వినతిపత్రం అందజేశారు. భూదాన్‌పోచంపల్లి మండలం కప్రాయిపల్లిలో సర్వే నెంబరు 169, 170 పట్టాభూమి పక్కన ఉన్న గ్రామకంఠం భూమి ని ఆక్రమించారని, దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సుంకరి రవి, సుంకరి కృష్ణస్వామి ఫిర్యాదు చేశారు.

యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూర్ గ్రామంలో మురుగు కాల్వ సమస్య తీవ్రంగా ఉందని గ్రామానికి చెందిన పలువురు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, వెంటనే సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి ఆరె రాజును ఆదేశించారు. విరివిగా మొక్కలు నాటాలి : కలెక్టర్

ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కలెక్టర్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా సోమవారం భువనగిరి మండలం అనంతారం శివారులోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయ ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీరుపోశారు. ఆయన వెంట డీఆర్డీవో నాగిరెడ్డి, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్‌రెడ్డి, అదనపు డీఆర్డీవో సురేశ్, ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాస, ఎంపీవో దినకర్, ఏపీవో బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్‌రావు ఉన్నారు.

# రంగాపురంలో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం

- గత ప్రభుత్వాన్ని తలపించే విధంగా అర్హుల ఎంపిక
- గుట్టుచప్పుడు కాకుండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ పట్టాల పంపిణీ
- అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలి
- తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించాలి
- సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షుడు ధర్మసోత్ పవన్ కళ్యాణ్ డిమాండ్




**పాల్వంచ టౌన్ జూలై 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల రూరల్ పరిధిలోని రంగాపురం గ్రామంలో సోమవారం నాడు అనర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపిక. గత ప్రభుత్వంలో హయాంలో కూడా రంగాపురం గ్రామంలో ఇదే తంతు ఏర్పడింది. ఇలా ఇంకెన్నాళ్లు. గ్రామంలో నిరుపేదలు అనే వారే లేరా. అసలు ఈ గ్రామంలో ఉన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఎన్నుకున్నది ఎవరు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల పెత్తనం ఏమిటి. కమిటీ సభ్యులు వారికి నచ్చిన వారి పేర్లనే తుది జాబితాలో చేర్చడం సరైన పద్ధతి కాదు. ఇందిరమ్మ కమిటీ సభ్యులను గ్రామస్తుల అందరి ప్రమేయం లేకుండా కమిటీ ఏర్పాటు చేసింది ఎవరు అంటూ గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. రంగాపురం గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వచ్చిన 13 పేర్లలో ఎంతమంది నిరుపేదలు ఉన్నారు. ఇందులో ఉన్నవారికి ఎంత భూములు ఉన్నాయి. వారు ఏ భవనాల్లో నివసిస్తున్నారో మరొకసారి జిల్లా అధికార యంత్రాంగం స్పందించి నిజంగా అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలంటూ సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షులు ధర్మసోత్ పవన్ కళ్యాణ్ నాయక్ ప్రశ్నించారు. ఇదే తరహాలో గ్రామస్తులకు సంబంధం లేకుండా వ్యవహరిస్తే మాత్రం రాబోయే రోజుల్లో తీవ్రంగా బుద్ధి చెప్పవలసి ఉంటుందంటూ వారు తెలియజేశారు. గ్రామ ప్రజల మధ్య జరగవలసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఎవరికీ తెలియకుండా, గుట్టుచప్పుడు కాకుండా పట్టాలు పంచడం ఏమిటంటు పంచాయతీ కార్యదర్శి ప్రశ్నించిన గ్రామస్తులు. ఆస్తులు అంతస్తులు ఉన్నవారికి ఇండ్లను కేటాయించారు మరి ఏమీ లేని నిరుపేదల పరిస్థితి ఏమిటంటు కూడా పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ మరియు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పందించి రంగాపురం గ్రామంలో ఎంతమందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయో వారు ఏ భవనాల్లో నివసిస్తున్నారో, వారికి వారి తల్లిదండ్రుల సంపాదించిన ఆస్తులు ఎంత ఉన్నాయో మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి నిజంగా నిరుపేదలైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలంటూ సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షుడు ధర్మసోత్ పవన్ కళ్యాణ్ నాయక్ డిమాండ్ చేశారు. రంగాపురం గ్రామపంచాయతీ కార్యదర్శికి వివరణ రంగాపురం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇచ్చిన జాబితాను పైకి పంపించడం జరిగినది. ఈ అర్హుల జాబితా ఎంపిక విషయంలో మా ప్రమేయం లేదన్నారు. ఏదైనా ఉంటే కమిటీ సభ్యులను అడగండ అన్నారు. ఈ జాబితాలో రాని వాళ్లకు మరో జాబితా వచ్చినప్పుడు అందులో లబ్ధిదారుల పేర్లు తప్పక వస్తుందని తెలియజేశారు.

# జులై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- హమాలి కార్మికులు భవన కార్మికులు ఆటో అండ్ మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్




**గుండాల జులై 7 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీసవేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికి జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గుండాలలో విస్తృతంగా ప్రచార నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాదన్న, ఐఎఫ్టియు గుండాల ఏరియా అధ్యక్ష కార్యదర్శులు యాసారపు వెంకన్న యనగంటి రమేష్ మాట్లాడుతూ హమాలి కార్మికులకుఆటో అండ్ మోటార్ కార్మికులకు గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీసవేతనం నెలకు 26వేల రూపాయలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా కమిటీ నాయకులు గడ్డం నాగేష్, సత్తు ధనరాజ్, మొక్క నరేష్, చంద్యా, వానపాకుల లాలయ్య, గంధసిరి కలం, చేబోతు రవి, పూసం నాగరాజు, ఎరుకల సురేష్, తాటి కృష్ణ, ఆవుల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలు వద్దు

- పార్టీలకు అతీతంగా మండల ప్రజల ప్రయోజనమే ముఖ్యం
- ప్రాంతం తర్వాతే రాజకీయాలు, పార్టీలు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** డంపింగ్ యార్డ్ విషయంలో మేము రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, ప్రజల ప్రయోజనమే మాకు ముఖ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నల్లవల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, జేఏసీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ విషయంలో మేము మొదటి నుంచీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నాం. డంపింగ్ యార్డ్‌ను అడ్డుకునే ప్రయత్నంలోనే ప్రజలకు సమాచారం అందించాం. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మద్రాసులో దాఖలైన పిటిషన్ నేడు విచారణకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది," అని తెలిపారు.డంపింగ్ యార్డ్ విషయంలో మనమందరం కలిసికట్టుగా ఉండాలి. రాజకీయాలకు తావు లేకుండా ప్రజల హక్కులను కాపాడుకునే దిశగా సమష్టిగా పోరాటం కొనసాగించాలి అని తెలిపారు.

వాట్సాప్ గ్రూపుల్లో అనవసరమైన పోస్టులు పెడితే, ప్రజల మధ్య భిన్నాభిప్రాయాలు కలుగవచ్చని హెచ్చరిస్తూ, అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, భాస్కర్, సుధాకర్ రెడ్డి, బుచ్చయ్య, ప్రకాష్, వినోద్, అంజయ్య, శంకర్, పోచయ్య, పాల్గొన్నారు